# పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)

MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS

Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి,

శ్రీ చిన్న తాతయ్య ,

మిషన్ డైరెక్టర్, మెప్మా

**సర్క్యులర్ నెం .450 / D2/NUHM/2014 తేది : /05/2017**

**విషయము:** ఆరోగ్యము & పౌష్టికాహారం – అంతర్జాతీయ ఋతుస్రావ పరిశుభ్రతా దినోత్సవం- 28.మే.2017 – నిర్వహించుట కొరకు – మార్గదర్శకాలు జారీచేయుట - గురించి

**సందర్భము:** 1. సర్క్యులర్ నెం.450 / D2/NUHM/2014-15 తేది: 15.03.2017 మిషన్ డైరెక్టర్ మెప్మా వారి నుండి పథకసంచాలకులకు, జి.వి.యం.సి, మరియు వి.యం.సి. పధక అధికారులకు

పట్టణ పేదరిక నిర్మూలనకు విశేష కృషి సల్పుతున్న మెప్మా సంస్థ పేదరిక నిర్మూలనలో ఆరోగ్యం ప్రముఖ పాత్ర పోషిస్తుందని గుర్తెరిగి మెప్మాలో సామాజిక ఆర్ధిక కార్యక్రమాలతో సమానంగా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టడం అందరికీ విదితమే. 2017-18 ఆరోగ్య వార్షిక క్యాలెండర్ ప్రకారం ప్రతీ నెలా ఒక ఆరోగ్య కార్యక్రమముపై సంఘసభ్యులకు అవగాహన కల్పించుటకు మెప్మా సంస్థ ప్రణాళిక సిద్ధం చేసి దానిని సందర్భము-1 ద్వారా పధక సంచాలకులకులందరికీ పంపుతూ తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించడమయినది. దానిననుసరించి ఇంతవరకు వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరిగినది. దీనిలో భాగంగా మే నెల 28వ తేదీనాడు అంతర్జాతీయ ఋతుస్రావ పరిశుభ్రతా దినోత్సవం జరపవలసియున్నది. ఈ దినోత్సవం గురించి సంక్షిప్తంగా క్రింద పేర్కొనబడినది.

**ఋతుస్రావ పరిశుభ్రతా దినోత్సవం – 28 మే 2017**

ఋతుస్రావ పరిశుభ్రతా దినోత్సవం వార్షిక అవగాహనా దినోత్సవం. ఈ దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం మే నెల 28 వతేదీన జరుపుకుంటారు. సామాన్య ప్రజలలో మరియు పేద, నిరుపేద మహిళలు, బాలికలలో ఋతుస్రావం పై ఉన్న మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలను తొలగించి చక్కటి ఋతుస్రావ పరిశుభ్రతా పద్ధతులు మరియు నిర్వహణా ప్రాముఖ్యతలపై అవగాహన కల్పించటమే ఈ ఋతుస్రావ పరిశుభ్రతా దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.

**చక్కటి ఋతుస్రావ నిర్వహణ అంటే...**

- మహిళలు మరియు బాలికలు ఋతుస్రావ సమయంలో విసర్జించు రక్తాన్ని మెత్తటి పరిశుభ్రమైన వస్త్రం (ఋతుస్రావ పాడ్) ను ఉపయోగించుట మరియు ఋతుస్రావ సమయంలో ఎక్కడైనా ఎప్పుడైనా ఎన్నిసార్లయినా ఆయా ప్యాడ్ లను మార్చుకునే అనువైన, గోప్యమైన ప్రదేశాలను కల్పించుట.
- ఋతుస్రావ సమయంలో శరీరాన్ని మరియు చేతులను శుభ్రం చేసుకొనుటకు అవసరమైన సబ్బు మరియు నీటిని కల్పించుట మరియు విసర్జించిన ప్యాడ్ లను సురక్షితంగా పడవేసే మూత కలిగిన డిస్పోజబుల్ డబ్బాలను ఏర్పాటుచేయుట.

కావున అన్ని జిల్లాల/ జి.వి.ఎం.సి. ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు వి.ఎం.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ మీ పరిధిలోని అన్ని పట్టణ సమాఖ్యాలలో ఋతుస్రావ పరిశుభ్రతా దినోత్సవాన్ని మే నెల 28వ తేదీన నిర్వహించాలి. ఈ అవగాహనా కార్యక్రమాలకు సంబంధిత శాఖల నిపుణులను ఆహ్వానించి వారిచే సంఘ సభ్యులకు, బాలికలకు మరియు పురపాలిక పాఠశాలలలోని విద్యార్థినులకు అపరిశుభ్ర ఋతుస్రావ నిర్వహణ వలన వచ్చు అనారోగ్యాలపై చర్చించి సరైన మరియు పరిశుభ్రమైన నిర్వహణా పద్ధతులపై అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమ నిర్వహణకు అగు ఖర్చులను మహిళా ఆరోగ్య సమితులలో ఉన్న అన్-టైడ్ ఫండ్ నుండి వినియోగించుకోగలరు. కార్యక్రమ అనంతరం సంబంధిత నివేదికలను (ఫోటోలు, పేపర్ క్లిప్పింగ్స్ తో సహా) మిషన్ డైరెక్టర్ మెప్మా కు పంపగలరు.

**మిషన్ డైరెక్టర్**
23/5 **మెప్మా**

**వరకు:-**

**పథక సంచాలకులందరికీ, జి.వి.ఎం.సి. మరియు వి.ఎం.సి. పదాదికారులకు.**